క్లుప్తంగా

ప్లేట్లు, గ్లాసులు అందజేత

లోకేశ్వరం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని రాయాపూర్‌కాండ్లీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం వీడీసీ సభ్యులు గ్లాసులు, ప్లేట్లను అందజేశారు. 48మందికి గ్లాసులు, ప్లేట్లతోపాటు టై, బెల్టులను హెచ్‌ఎం దేవిదాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు ఉన్నారు.

ఖానాపూర్ ముస్లిం జేఏసీ అధ్యక్షుడిగా ఇర్ఫాన్



ఇర్ఫాన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని భర్కత్‌పుర కాలనీ ఉర్దూ భవన్‌లో ఆదివారం జరిగిన ముస్లిం సంఘాల ఐక్యవేదిక (ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ) అధ్యక్షుడిగా ఇర్ఫాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎండీసీ అధ్యక్షుడు అబ్దుల్ ఖలీల్, నాయకులు అమానుల్లా ఖాన్, షోయబ్, అయుబ్, మెహరాజ్, నసీర్, బాబర్, కరీం, జహీర్, వాహబ్, అఖిల్, అప్సర్, షారు తదితరులున్నారు.

వైద్యశిబిరానికి స్పందన



చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యుడు

నిర్మల్: జిల్లాకేంద్రంలోని షేక్‌సాహెబ్‌పేట(ఇస్లాంపుర)లో శ్రీఆదిత్య సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి, కంబల్‌పోష్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 12ఏళ్లలోపు పిల్లలకు డాక్టర్ వసుకుమార్ వైద్యసేవలు అందించి అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇచ్చారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఎండీ డాక్టర్ ప్రమోద్‌చంద్రారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎంఏ కలీం, ప్రధాన కార్యదర్శి ఎండీ సిరాజుద్దీన్, సభ్యులు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు



మిఠాయిలు తినిపించుకుంటున్న నేతలు

లోకేశ్వరం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రారంభించడంతో ఆదివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధీర్‌రెడ్డి, ముధోల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షఫీ, మండల యూత్ అధ్యక్షుడు హర్షసాయి ప్రసాద్, సాయిప్రసాద్ ఉన్నారు.

రక్తదానం గొప్పది



రక్తదాన శిబిరంలో పాల్గొన్న వైద్యులు

నిర్మల్: అన్నిదానాల్లో కన్నా రక్తదానం గొప్పదని పిల్లల వైద్య నిపుణుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చక్రధారి, జిల్లా కోశాధికారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ గడపాలె రమేశ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కావేరి బ్లడ్‌బ్యాంకులో ఐఏపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 25 మంది యువకులు, వైద్యులు రక్తదానం చేయగా వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వేణుగోపాలకృష్ణ, నరేందర్‌రెడ్డి, వంశీకృష్ణరెడ్డి, కె.గౌతం, వెంకటరమణ, తుమ్మల దేవరావు, హేమంత్, శివవర్ష, దీపక్‌రెడ్డి, ఇక్రముద్దీన్, ప్రవీణ్, సంక్షిప్తరెడ్డి సంజయ్ కుమార్, చైతన్య, దేవేందర్‌రెడ్డి, రామకృష్ణ, పి.సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణంరాజు, నేరెళ్ల హన్మంతు, పోలీసు భీమేశ్, కావేరి బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



దిలావర్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో..



భైంసా ఏరియాస్పత్రిలో ప్రశంసాపత్రాలు అందుకున్న పారిశుధ్య కార్మికులతో ఎమ్మెల్యే రామారావు



ఖానాపూర్‌లోని తెలంగాణచౌక్ వద్ద ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే బొజ్జు



లక్ష్మణచాంద కేజీబీవీలో విద్యార్థినుల ప్రదర్శన

ఘనంగా జెండా పండుగ

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయలు మహనీయుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భైంసా ఏరియాస్పత్రిలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ జాతీయ జెండా ఆవిష్కరించి పారిశుధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలు అందించారు. భైంసా పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ అవినాష్‌కుమార్, ఆర్డీవో కార్యాలయంలో సీహెచ్.కోమల్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లాకేంద్రంలోని ప్రధాన కోర్టులో జడ్జి కర్ణకుమార్, జెడ్పీ కార్యాలయంలో సీఈవో గోవింద్, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ రాజేశ్‌మీనా జాతీయ జెండా ఎగురవేశారు. ఖానాపూర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కోర్టు ఆవరణలో జడ్జి జితిన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, యువజన సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నిర్మల్ ప్రధానకోర్టులో చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న జడ్జి కర్ణకుమార్



కుభీర్‌లో జెండా ఎగురవేస్తున్న ఏవో సారిక



బాసర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు



నిర్మల్‌లోని మంచిర్యాల చౌరస్తా వద్ద జేసీబీ యూనియన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ



నిర్మల్ శివాజీచౌక్‌లో శ్రీరామ టింబర్ డిపో ఆవరణలో జెండా వందనం చేస్తున్న ఓ కుటుంబం



దస్తురాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అధికారులు, నాయకులు



మామడ: పొన్కల్‌లో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



పెంబిలో..



జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అంజి కుమార్‌రెడ్డి, నాయకులు



ముధోల్‌లో జెండావందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్, తదితరులు



లోకేశ్వరం: రాజూర ప్రాథమిక పాఠశాలలో మహనీయుల వేషధారణలో విద్యార్థులు



భైంసారూరల్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయజెండా ఎగురవేస్తున్న సీఐ నైలు



నిర్మల్‌రూరల్: మంజులాపూర్‌లో ర్యాలీ



నిర్మల్‌లోని క్యాంపు కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు



సోన్ పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ నవీన్‌కుమార్, సిబ్బంది



సారంగాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు



తానూరు: ఎల్వి జెడ్పీ పాఠశాలలో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



కుంటాలలో..

ప్రారంభమైన ప్రజాసంక్షేమ పథకాలు

- మండలానికో గ్రామం ఎంపిక
- లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించిన అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జారీ కార్యక్రమాలను ఆదివారం ప్రారంభించింది. మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఈ నాలుగు పథకాలకు ఎంపికైన అర్హులకు పత్రాలు పంపిణీ చేశారు.

భైంసారూరల్: భైంసా మండలంలో ఎంపిక చేసిన ఖత్‌గాం గ్రామంలో నాలుగు పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు భైంసా మండల ప్రత్యేక అధికారి కోమల్‌రెడ్డి పత్రాలు అందించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 41, ఇందిరమ్మ ఇళ్లు 77, రేషన్ కార్డులు 28, రైతు భరోసా 31 మందికి అర్హత పత్రాలను అందించారు. భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఏడీఏ వీణ, ఏఓ గణేశ్, అర్‌ఐ కృష్ణాగౌడ్, ఎంపీవో మోజంహుస్సేన్, ఏపీఓ శివలింగం, మాజీ సర్పంచులు రాజు, రాము, ఎస్సై శ్రీనివాస్, ఏఎస్సై మారుతి పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలో వడ్యాల్‌తండాలో అర్హులకు పత్రాలను మండల ప్రత్యేకాధికారి, డీటీడీవో రాథోడ్ అంబాజీ పేర్కొన్నారు. డీసీసీబీ వైస్‌చైర్మన్ రఘునందన్ రెడ్డి, నిర్మల్ ఏఎంసీ వైస్‌చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ జానకి, ఎంపీడీవో రాధ, ఎంపీవో అమీర్‌ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేశ్వర్ పాల్గొన్నారు.

సోన్: మండలంలోని సంఘంపేట గ్రామంలో ల్యాండ్స్ అండ్ సర్వే ఏడీ, మండల ప్రత్యేకాధికారి రాథోడ్ సుదర్శన్ నాయక్ ప్రారంభించారు. 49 మందికి ఇందిరమ్మఇండ్లు, 44 మందికి నూతన రేషన్ కార్డులు, 48మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 359 మందికి రైతుభరోసా మంజూరైనట్లు పేర్కొన్నారు. రాజేశ్వర్, తహసీల్దార్ మల్లేశ్, ఎంపీడీవో సురేశ్, ఏవో వినోద్‌కుమార్, ఐకేపీ ఏపీఎం గంగామణి, ఏపీవో మంజుల పాల్గొన్నారు.



భైంసారూరల్ : ఖత్‌గాంలో అర్హులకు పత్రాలు అందిస్తున్న ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావుపటేల్

లోకేశ్వరం: మండలంలోని బాగాపూర్ గ్రామంలో 552 మందికి రైతుభరోసా, 28 మందికి రేషన్‌కార్డులు, 56మందికి ఇందిరమ్మ ఇళ్లు, 50 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలను సివిల్ సప్లయ్ డీఎం గోపాల్ అందజేశారు. తహసీల్దార్ మోతీరాం, ఎంపీడీవో వెంకటరమేశ్, ఎంపీఈవో సోలమాన్‌రాజ్, ఏవో గిరిధర్ ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని పెండల్‌దరి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను సారంగపూర్ ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ పేర్కొన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ అయిర నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు, ఎంపీఓ అజీజ్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

తానూరు: మండలంలోని సింగన్‌గాం గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను తహసీల్దార్ లింగంమూర్తి అందించారు. కార్యక్రమంలో ఎంపీవో నసీరొద్దీన్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సోన్: సంఘంపేటలో మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులతో అధికారులు

నిర్మల్‌రూరల్: నిర్మల్‌రూరల్ మండలంలోని తాంష గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించి మంజూరు పత్రాలను ఆర్డీవో రత్నకల్యాణి అందించారు. ఎంపీడీవో గజానన్, ఎంపీఓ శ్రీనివాస్ గౌడ్, ఏపీఓ తుల రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

కుంటాల: అసెంబ్లీలో మాట్లాడి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. మండలంలోని విఠాపూర్ గ్రామసభలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. డీపీవో శ్రీనివాస్, తహసీల్దార్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో లింబాద్రి, డీటీ నరేశ్‌గౌడ్, ఎంపీవో ఎంఏ రహీంఖాన్, కార్యదర్శి ఉత్తమ్ పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎనిమిది మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 68 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 16మందికి రేషన్‌కార్డులు, 19మందికి రైతుభరోసా మంజూరు పత్రాలు అందించినట్లు ప్రత్యేకాధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శివకుమార్, ఏపీవో శిరీష తదితరులున్నారు.

దస్తురాబాద్: మండలంలోని దేవునిగూడెం గ్రామంలో 164 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 46 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 45మందికి రేషన్‌కార్డులు, 232మందికి రైతుభరోసా మంజూరుపత్రాలను అందించినట్లు మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్ గౌడ్ తెలిపారు. ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఎంపీవో రమేశ్‌రెడ్డి, డీటీ యాదవరావ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్ ఉన్నారు.



కుంటాల: విఠాపూర్‌లో ఇల్లు మంజూరుపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



లోకేశ్వరం: బాగాపూర్‌లో లబ్ధిదారుకు మంజూరు పత్రం అందిస్తున్న ప్రత్యేకాధికారి గోపాల్

ఖానాపూర్: మండలంలోని అడవిసారంగాపూర్ గ్రామంలో నాలుగు పథకాలకు 201 మందికి మంజూరుపత్రాలను లబ్ధిదారులకు అందించారు. 46 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 18 మందికి రేషన్‌కార్డులు, 21 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 116 మందికి రైతుభరోసా మంజూరుపత్రాలను మండల ప్రత్యేకాధికారి జీవరత్నం ఆధ్వర్యంలో అందించారు. తహసీల్దార్ శివరాజ్, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, ఎంపీడీవో సునీత, ఎంపీవో రత్నాకర్‌రావు, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు దయానంద్, నిమ్మల రమేశ్ తదితరులున్నారు.

మామడ: ఆరు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వదేనని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. మండలంలోని వస్తాపూర్ గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాల మంజూరుపత్రాలు అందించారు. కాంగ్రెస్ మండల కన్వీనర్ భుజంగ శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, బాపయ్య, రఫీ, గంగారెడ్డి తదితరులున్నారు.



సారంగపూర్: పెండల్‌దరిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందిస్తున్న అధికారులు



నిర్మల్‌రూరల్ : లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్న ఆర్డీవో రత్నకల్యాణి



ఖానాపూర్ : అడవిసారంగపూర్ గ్రామసభలో లబ్ధిదారులతో అధికారులు, నాయకులు

వైద్యసేవలు అందించడం అభినందనీయం

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల: గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉచితవైద్యసేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. నిర్మల్ స్వప్న మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నర్సాపూర్ (జి), కుంటాల మండలాలకు రూ.14 లక్షలతో ఏర్పాటు చేసిన రెండు అంబులెన్స్‌లను ఆదివారం కుంటాల గజ్జలమ్మ ఆలయ ఆవరణలో ప్రారంభించారు. ఓలా గ్రామానికి చెందిన నాలం స్వప్న, శశికాంత్‌ను అభినందించారు. డాక్టర్ శశికాంత్ మాట్లాడుతూ.. ఉచిత అంబులెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం మెగా వైద్య శిబిరం నిర్వహించి రోగులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. అంతకుముందు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గజ్జలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గజ్జారాం, జీవీ రమణారావు, నాయకులు శంకర్ గౌడ్, జుట్టు మహేందర్, వెంగల్‌రావు, నాలం సాయన్న, చిన్నారెడ్డి, ఎగ్గాం గజ్జారాం, పడకంటి దత్తాత్రి, సిర్యాకర్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్సు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్లాస్టిక్ వినియోగించొద్దని ప్రచారం

లక్ష్మణచాంద: ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాలను వివరిస్తూ మండలంలోని పార్‌పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం గణతంత్ర దినోత్స వం పురస్కరించుకొని ప్లాస్టిక్ వాడవద్దు -కాన్సర్ బారిన పడొద్దు అంటూ విష్ణుతేజ అనే ఎస్‌జీసీ విద్యార్థి ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలను వివరించే వేషధారణ ధరించి డ్రైగ్ టీచర్ గంగ సురేశ్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ప్లాస్టిక్ వినియోగానికి దూరం ఉండాలని సూచించారు.



ర్యాలీలో పాల్గొన్న విష్ణుతేజ